
**సంగమయ్య** సంగీతం మష్టారి ఏకైక శిష్యుడు ఏకాంబరం కూచుని ఈమధ్య పేపర్లో చదివిన వార్త గురించి దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. సంగీతంతో వ్యాధులు కుదుర్చవచ్చు. పంటలు దిగుబడి పెంచవచ్చు. ఆవులు ఎక్కువ పాలిచ్చేలా చేయవచ్చు. అదీ ఆ వార్త. ఇది ఎంతవరకు నిజం. ఎవరేనా చే°సి చూపించగలరా అని?! గురువుగారిని ధైర్యంచే°సి అడుగుదామా అంటే వారం రోజుల్నుంచి ఆయన ధుమధుమ లాడుతూ, దగ్గరి కెళితే చాలు మండిపడి పోతున్నారు.

ఆయన కోపం ఏమైనా చల్లారిందేమోనని ఒకటి రెండుసార్లు ప్రయత్నించి చూశాడు. అన్నిసార్లూ బెడి°సికొట్టింది. ఒకసారేమో- "ఒళ్ళు పడతానండీ" అని చేరువకి వెళ్ళబోయాడు. ఆయనేమో-"పళ్ళు రాల్తాయి. వెళ్ళవతలికి" అన్నారు. ఇంకోసారి, "పాట చెపుతారా?" అన్నాడు ఏకాంబరం. "తాట వలుస్తాను. రా" అన్నారు గురువుగారు.

ఈ సంవాద దరువు అయ్యాక తాను మళ్ళీ ఏ మొహం పెట్టుకుని గురువుగారి దగ్గరికి వెళ్ళగలడు.

దాని- °సగ్గో °సరి. ఈవాళ మళ్ళీ పేపర్లో అదే వార్త చదివిం దగ్గర్నుంచీ, శిష్యుడికి మరీ మతి మతిలో లేదు. తానా సంగీతం నేర్చుకుంటూనే ఉన్నాడాయె. మరి ఆ నేర్చుకునేదేదో ఇలాంటి పాల ప్రాజెక్టు వెలయించేదో. చేల చేవ పెంచేదో, రోగాల్ని నయంచే సేదో సంగీతం నేర్చేసుకుంటే సొంత ఊరు చేరుకుని ఆ ఉన్న ఒక ఆవుతో పది ఆవుల పాడి కూడబెడితే, తాతలనాటి ఆ ఒక్క ఎకరం కొంద్రలోనే పది పన్నెండు ఎకరాల ఫలసాయం సాధించుకొని, హాయి గా జీవితం వెళ్ళమార్చుకోనూవచ్చు. పెళ్ళికి పిల్ల నివ్వడానికి ఎవరేనా మరి ఆలోచన లేకుండా తమంత తాముగా వస్తారు. సంసారం పెట్టాక దేవుడు మేల్చేస్తే-'ఇక్కడ సంగీతంతో రోగాలు కుదర్చబడును' అని బోర్డు తగిలించి, ఊళ్ళో ఖాయలాపడ్డవాళ్ళకి ఇంజక్షన్లకోసం డాక్టర్ల దగ్గిరికెళ్ళే బాధ తప్పించి సంగీతంతో నయంచే°సి నాలుగు రూకలు కూడబెట్టుకోనూవచ్చు. ఆలస్యం అయినకొద్దీ ఈలోగా రావల°సిన ఆదాయం అంతా ఊరికే పోతున్నట్టేకదా. గురువుగారు చూస్తే పాఠం మాటెత్తితే పళ్ళు రాలగొట్టేటట్టున్నారు. ఎలా చావడం అని మథనపడి పోతున్నాడు ఏకం.

పాఠం చెప్పని గురువు దగ్గర తానెందు



కుండాలీ- గుడ్డలు తేవడానికీ, కూరలు తేవడానికీనా. ఈయనేనా మహా సంగీతం చెప్పే గురువు. లోకంలో ఇహ సంగీతం చెప్పేవాళ్ళే లేరా? అన్నంతవరకూ పోయింది ఏకం ఉద్రేకం. ఇంతకీ ఆయన ధుమధుమలకి తాను చేసిన తప్పేమిటీ అంట? గురువుగారు అల్లం నేరేడు పండ్లు తెమ్మన్నారు. అల్లం వేరూ, నేరేడు పళ్ళు వేరూ అని తను అనుకున్నాడు. కూరలవ్వ దగ్గిరి కెళ్ళి అడిగితే నేరేడు పళ్ళు లేవని, అల్లం ఒకటీ ఇచ్చింది. అది చూసిన గురువుగారు అల్లం తన మొహాన

ఇలా మధన పడుతూ ఉండగా, ఇంతలో వచ్చింది గురువుగారి పిలుపు, "ఒరే బొట్టిగా! ఇలా తగలడు" అంటూ. తగలడు అంటే అన్నారు కాని, పిలుపే చాలు అనుకుని ఏకం ఏకంగా ఒక ఉరుకున గురువుగారి గదిలో కెళ్ళాడు.

"ఆ పుస్తకం ఇలా పట్టుకురా" అని ఉరిమారు గురువుగారు.

కంగారుగా ఉన్నప్పుడే మరిన్ని పొరపాట్లు వస్తాయి.

"ఏ పుస్తకమండీ... అట్టలేని అట్టడుగుదా? నలిగిపోయిన నడిమిదా, పూజలో ఉంచే పురాణమా?" అనడిగాడు ఏకం.


"ఒరి చవటాయ్! ఆ పక్కనున్న 'గీత సంప్రదాయ ప్రదర్శిని' ఇలా ఇచ్చి, అవతలకి తగలడు" అన్నారు కసిరికొడుతూ గురువుగారు.

శిష్యుడికి ఒళ్ళుమండింది. "మీ కిదే మాయరోగం...సరిగా చెప్పి చావరు, మళ్ళీ అడిగితే మండిపడతారు" అంటూ 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని' తీసి గురువుగారి మొహంమీద కొట్టినంత పనిచేసి బయటికి దూసుకు నడిచాడు శిష్యుడు.

గురువుగారు పళ్ళు పటపటా కొరికాడు. కాని, ఏంలాభం? వినడానికి శిష్యు డక్కడ ఉంటేగా? అప్పటి కప్పుడే అవతలికి నడవనే నడిచాడు.

"చూడండి, ఈ అధ్వాన్నపు వెధవ. నాకు మాయరోగం అంటాడా? ఇంటికి తోలేస్తాను. పేడ కుప్పలు పోగేసుకుంటూ పడుండవలసిన బ్రాహ్మడికి సంగీతం తక్కువయిందా" అని కోపం దిగమింగలేక, పైకి కక్కలేక పుస్తకంమీద చూపించబోయి, లెంపలేసుకుని, మెల్లిగా పుస్తకం తెరిచారు అయ్యవారు.

గురువుగార్ని కూడా ఈ సమస్యే పీడిస్తోంది. పేపర్లో పాడిపంటల మీద సంగీతం ప్రభావం గురించిన వార్త తనూ చదివాడు. అయితే, దీపాలు వెలిగించే రాగాలున్నాయని విన్నాడు కాని, రాగాలలో పాల వర్షం కురిపించేవీ, ధాన్యలక్ష్మిని ధారాళంగా అందించేవీ ఉన్నట్టు ఎక్కడా విన్లేదు. చదవలేదు. మరి ఈమధ్య సైంటిస్టులమంటూ కొందరు పేపర్లలో తెగ రాసేస్తున్నారు- సంగీతంతో ఇవన్నీ చెయ్యొచ్చని. రోగాలు కుదిర్చే రాగాలున్నాయి. ముత్తుస్వామి దీక్షితులవారు కృతిరాసి పాఠం చేయించగా, ఆయన శిష్యుడి శూలనెప్పి చేత్తో తీసి అవతల పారేసినట్టు పోయిందిట. చచ్చిపోయిన వసివాణ్ణి త్యాగరాజస్వామి 'నా జీవాధార' అని పాట పాడి బతికించినట్టు సినిమాలో కూడా చూపించారు. పోయిన ప్రాణమే తీసుకొచ్చిన సంగీతానికి రోగాలనగా ఎంత...ఇట్టే నయం చేస్తుంది. అయితే, దీని వైనం




# గుణమిచ్చిన గుమ్మకాంభోజి

చాగంటి
కృపాలేశ్వర రావు

ఏమిటో సరిగా తెలుసుకోవాలి. సంగీతం పాల వెల్లువ పారిస్తుందంటే మరీ అర్జంటుగా తెలుసుకోవాలి. పాల పాకెట్లలో ఈమధ్య బొద్దింకలు, తేళ్ళూ వస్తున్నాయని పేపర్లో పడింది. మన ఆవు పాడి మనమే ఎక్కువ చేసుకుని పాల పాకెట్ల పాలబడవలసిన గోల తప్పించుకోవచ్చుగదా అనుకుంటూ 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని' తిరగెయ్యడం మొదలు పెట్టారు గురువుగారు.

కొట్టి, "ఏమీ తెలీని దద్దమ్మవి దొరికావుకదురా. ఇంక నీకు సంగీతం వచ్చినట్టే" అని మండిపడ్డాడు. వివరంగా పెద్ద నేరేడు పళ్ళు అని చెపితే అవే తెచ్చేవాడుకదా తను. లోకువగా దొరికాడుకదా అని ఇలా వేధిస్తాడా తనని? ఏమన్నా న్యాయమా!




ఇంతలోకే తిరుగుతున్న ఫాన్ ఆగింది. తాన్ సేన్ దీవక్ రాగం పాడితే దీపాలు తమంత తాము వెలిగాయట. మనది కర్ణాటక సంగీతం. ఏ రాగం పాడితే పని జరుగుతుంది అనుకుంటుండగా 'సుప్రదీపం' రాగం పేరు ఠక్కున తగిలింది. ఇది చక్కగా కుదిరేలా ఉంది. వెనకెపుడో కరెంటు లేని రోజుల్లో దీవక్ పాడితే నూనె దీపాలు వెలిగాయి. ఇప్పుడు కరెంటు దీపాలకి అంతకంటె పవరున్న రాగం కావాలి కదా. సుప్రదీపం అంటే దీవక్ రాగంకంటె పవరెక్కువని పేరులోనే తెలుస్తోంది. దీవం, ప్రదీవం, సుప్రదీవం అన్నాడు శాస్త్రకారుడు. ఎవరు చెప్మా. తానే కావును! ఈ రాగం పాడి చూద్దాం అనుకుని ఆరోహణ, అవరోహణ, రాగలక్షణం అవీ చూసి పాడటం మొదలు పెట్టాడో, లేదో లైట్లు వెలగడం అలావుంచి, బయట హెూరున వాన కురవడం మొదలైంది. ఎండలు మండిపోతున్న ఈ రోజుల్లో వాన చల్లదనం హాయి కలిగించినా, ఏమి టీ వైపరీత్యం అనుకుంటూ నిర్ఘాంతపోయారు గురువుగారు.

బయట అరుగుమీద కూర్చున్న శిష్యుడు అమాంతం గురువుగారున్న గదిలోకి జొరబడ్డాడు. "స్వామీ! ఇప్పుడు మీరు పాడింది 'అమృతవర్షిణి' రాగమా ఏమిటి...అనుకోకుండా వానొచ్చింది. ఆవో, అపర ముత్తుస్వామి దీక్షితుల వారుకదా తమరు. అతివేడితో అలమటించిపోతున్న సమయంలో చల్లని వాన కురిపించారు" అన్నాడు శిష్యుడు ఏకం, గురువుగారిని ఖుషామత్తు చేసేందుకు అనుకోకుండా వచ్చిన అవకాశాన్ని జారవిడువకుండా.

గురువుగారికి శిష్యుడితో అబద్ధం చెప్పడం ఇష్టంలేదు. అయినా అటూ, ఇటూ కాకుండా (అనాడు ధర్మరాజుకే తప్పలేదు)-"నీలో ఇంత చురుకుదనం ఉందిరా, బొట్టిగా! అయితే ఇంకో సంగతి కూడా విను. మరి సుప్రదీవం రాగం కూడా పాడాను. లైట్లు రాలేదేం" అంటుండగానే ఆగిపోయిన ఫాను తిరగడం మొదలెట్టింది. గురువుగారు సంబరపడిపోయారు.

"స్వామీ! లైట్లు వెలగాలంటే స్విచ్చి వేసి ఉంచాలిగదా? ఎలాగైనా ఫాను తిరిగిందా, లేదా? తమరు అపర తాన్ సేన్ కూడానండీ బాబోయ్. మరి చెప్పకండి...నా అదృష్టంకొద్దీ మీ దగ్గిర శిష్యరికం చేసే భాగ్యం కలిగింది. అలాగే రోగాలు కుదిర్చేవీ, పాడి పంటలు వృద్ధిచేసేవీ రాగాలున్నాయిట- పేపర్లలో రాశారు శాస్త్రజ్ఞులు. ఆ పుస్తకం అంతా గాలించి ఆ రాగాలేవో బయటికి లాగి, నాకు నేర్పించేదాకా మీ కాళ్ళట్టుకు వదల్ను" అంటూ గురువుగారి కాళ్ళు పట్టుకోబోయాడు శిష్యపరమాణువు, ముద్దొచ్చినపుడే చంకెక్కమన్నారు అన్న సామెత గుర్తు కొచ్చి.

"ఓ, అదెంత పని! రేపు మంచిది. పొద్దున జ్ఞాపకం చెయ్యి" అన్నారు అయ్యవారు మేకపోతు గాంభీర్యంతో. ఇంతట్లోకి గురువుగారి భార్య రొప్పుకుంటూ లోపలికొచ్చి, "ఏడీ ఎక్కడున్నాడు- ఈ ఏకం...శతమర్కటం? లేగదూడని సరిగ్గా కట్టలేదు. అది తాడు విడిపించుకుని తల్లి పాలన్నీ తాగేసింది. పాలు పిండుదామని వెడితే ఆవు దగ్గరికే రానివ్వడం లేదు. రాత్రికి పాల్లేవు. రేపటికి మజ్జిగ లేదు. ఏం చేస్తారో చేసుకోండి" అంటూ దులుపుడు మొదలెట్టింది.

ఇప్పటికి కొన్నాళ్ళుగా, అంటే ఆవిణ్ని గురువుగారు ముద్దుకి నేరేడుపండుతో పోల్చిం దగ్గర్నుంచీ కదన కుతూహల రాగం ఆలపిస్తున్నా రామె. దానికి తోడు ఈ ఉపద్రవం ఒకటి.

అయితే ఇప్పుడు కర్తవ్యం ఏమిటి? ఇప్పుడు ఇదే ఆవుచేత పాలిప్పించగలిగానా, మన పలుకుబడి పెరగడానికి వేరే దాఖలాలు అవసరం లేదు. పైగా ఇంటావిడ తన ప్రయోజకత్వాన్ని మెచ్చుకున్నా, మెచ్చుకోక పోయినా కనీసం వెనకటి కోపం మరిచిపోతే చాలదూ అని అనుకున్న గురువుగారికి మళ్ళీ గొంతుకలో వచ్చి వెలక్కాయ పడ్డట్టయింది.

ఉపాయం బాగానే ఉంది. అయితే ఏ రాగం పాడితే పని సానుకూలం అవుతుంది అని మీమాంసలో పడ్డారు. గురువుగారి అవస్థ కనిపెట్టిన శిష్యుడు, "క్షీరసాగర శయనా పాడండి, గురువుగారూ! మన గోమాత ఏమైనా కరుణించి క్షీరం సాగరంలా ప్రవహింప చేస్తుందేమో!" అని అందించబోయాడు.

"అదికాదురా, శిష్యా! ఈ సందర్భంలో పాడవలసింది గుమ్మకాంభోజి రాగం. కమ్మగా గుమ్మ కాంభోజి పాడితే చూశావూ! గుమ్మపాలు ఒక్కుమ్మడి కురిపించేస్తుంది గోమాత-సదు" అంటూ గురువుగారు ఆవు దగ్గిరికెళ్ళి కొమ్ములు పట్టుకొని ఆవు చెవు దగ్గరగా నుంచుని గుమ్మ కాంభోజి ఆలపించగా, శిష్యుడు చెంబుతో పొదుగు దగ్గర కెళ్ళాడో, లేదో ఫెడేలున ఆవు ఒక్క తన్ను తన్నడమేమిటి, "గురువుగారోయ్" అంటూ శిష్యుడు అల్లంత దూరంగా పడి పాలచెంబులో దూరిన తలను తీసుకోలేక గంతులేస్తుండగా, ఇటు గురువుగార్ని ఆవు కొమ్ముతో కటాక్షించేసరికి ఆయన మూడుసార్లు దొర్లి ఆరు గజాలవతల శవాసనం పోజులో వెల్లకిలా పడిపోవడం త్రుటిలో జరిగిపోయాయి.

గురువమ్మగారు గుండెలు బాదుకొంటూ-"మీ గుమ్మకాంభోజి గుమ్మలూరు సంత కెళ్ళా, దెబ్బ గట్టిగా తగిలిందా? తల దిమ్మెక్కింది గావును" అంటూ గురువుగారి తల ఒళ్ళో పెట్టుకుని కొంగుతో విసురుతూ సేద తీర్చటం మొదలు పెట్టారు.

కొంచెం సేపటికి తేరుకున్న గురువుగారు-దెబ్బ తగిల్తే తగిలింది, ఇంటావిడ మళ్ళీ ప్రసన్నురాలైందని లోలోపల సంబరపడుతూ పైకిమాత్రం, ఇంకా స్సేవ ఆవిడచేత ఉపచారం చేయించుకుందామని "ఉస్సురుస్సు"రని మూలగడం మొదలు పెట్టాడు.

శిష్యుడు కూడా వళ్ళు దులుపుకుని లేచి, కీళ్ళు తొలగలేదు నయం ఒహటీ, ఇహ రెండోది-మళ్ళీ గురువుగారూ, గురువమ్మగారూ సయోధ్యగా ఉంటున్నారు. ఇది తనకీ మంచిదే. గుమ్మ కాంభోజి ఈవిధంగానేనా గుణ మిచ్చిం దన్నమాట...అనుకుంటూ గుట్టు చప్పుడు కాకుండా లోపలికి నడిచాడు. ●